ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్నజి ల్లాఎన్నికలఅధి కారి సంతోష్

గద్వాల అర్బన్, మార్చి 19 : పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సంతోష్ అధికారులను అదేశించారు. కలెక్టరేట్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్, వీడియో వీవింగ్ సర్వేలేన్స్, బృందాలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్టమైన నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించి, నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. ఏప్రిల్ 18నుంచి ఎన్నికలు పూర్తయే వరకు నిరంతరం టీంలు అన్ని చురుకుగా పనిచేయాలన్నారు. గతంలో జరిగిన లోపాలను సరి చేసుకుని పనిచేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అధికారులు రాంచందర్, నర్సింగ్‌రావు, అధికారులు ఉన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

● జిల్లా షెడ్యుల్డ్ కులాల అధికారిణి నుషిత

విద్యార్థులతో మాట్లాడుతున్నషెడ్యు ల్డ్ కులాల జిల్లాఅధి కారిణి నుషిత

ఖిల్లాఘణపురం, మార్చి 19 : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని జిల్లా షెడ్యుల్డ్ కులాల అధికారిణి నుషిత అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ముందుగా వసతి గృహ పరిసరాలు, గదులు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం కొనసాగుతున్న పది పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్ష సమయంలో ప్రశ్నలను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా చదివి సమాధానాలు రాయాలన్నారు. ప్రతి రోజూ సబ్జెక్టుల వారీగా రివిజన్ చేసుకోవాలని అన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, వసతి గృహానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం వేడి ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సిన్ తప్పనిసరి వేయించాలి

● జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు

గద్వాల రూరల్, మార్చి 19 : సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పశువులకు వ్యాక్సిన్ తప్పక వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వెంకంపేట, కుర్వపల్లి, కొండపల్లి, బసల్‌చెర్వు గ్రామాల్లో నిర్వహించిన పశువులకు గాలికుంటు నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపదను కాపాడుకోవడానికి పాడిరైతులు గేదేలు, ఎద్దులు, ఆవులకు గాలికుంటు వ్యాధినివారణ టీకాలు తప్పక వేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శంకరయ్య, అర్పిత సిబ్బంది రాముడు, జహంగీర్ పాల్గొన్నారు.

అట్టహాసంగా విజ్ఞాన మేళా

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న పాఠశాల చైర్మన్ శ్రీధర్‌గౌడ్‌ద ంపతులు

ఆత్మకూరు, మార్చి 19 : పట్టణంలోని ఎం.వీ. రామన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విజ్ఞాన మేళా అట్టహాసంగా ప్రారంభించారు. పాఠశాల 35వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన మేళాలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సబ్జెక్ట్‌ల ప్రయోగాలను తమ సొంత నైపుణ్యాలతో ప్రదర్శించారు. ముందుగా పాఠశాల చైర్మన్ మొగిళి శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఆన్సీశ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వహించి విజ్ఞాన మేళాను ప్రారంభించారు. అనంతరం 1 నుంచి 10 విద్యార్థులు తరగతి గదుల్లో ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రయోగాలను విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. సాయంత్రం నిర్వహించిన ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల గాడ్యుయేషన్ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సలహాదారు ఎం. రాములు, ఉపాధ్యాయులు,బో ధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం

కోదండరామాలయంలో స్వామివారి కల్యాణవేడు కలనుజ రిపిస్తున్నఅర్చకులు

ఇటిక్యాల, మార్చి 19: బీచుపల్లి క్షేత్రంలోని కోదండరామాలయంలో పునర్వసు నక్షత్రమున మంగళవారం స్వామి వారి కల్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ అర్చకులు భువనచంద్ర, దత్తు స్వామి భానుమూర్తి వేదమంత్రోచ్ఛరణములతో స్వామివారి కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. కనులపండువగా సాగిన ఈ వేడుకల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి మొక్కులు తీర్చుకొన్నారు. కార్యక్రమాలను ఆలయ మేనేజర్ సురేందర్ రాజు పర్యవేక్షించారు. భక్తులకు ఆలయ కమిటీవారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రథోత్సవం.. రమణీయం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వడ్డేపల్లి, మార్చి19 : మండలంలోని జూలేకల శివారులో వెలిసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి రథోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా రుద్రాభిషేకం, హోమం, శివ పార్వతుల కల్యాణో త్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ఆయాగ్రామాల ప్రజలు వందలాదిగా తరలి వచ్చి కాయకర్పూరాలు సమర్పించి రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవం అనంతరం ప్రత్యేకంగా వెలిసిన దుకాణాల వద్ద వస్తువులు, ఆటబొమ్మలు, స్వీట్లను కొనుగోలు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కౌన్సిల్‌సహ కారంతో పట్టణాభివృద్ధి

● మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ● రెండుపద వులకురా జీనామా

వనపర్తి, మార్చి 19: మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో వనపర్తి పట్టణాన్ని శరవేగంగా అభివృద్ధి చేశామని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నాటకీయ పరిణమాల మధ్య మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు తమ రాజీనామా పత్రాలను కమిషనర్ పూర్ణచందర్‌కు మంగళవారం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇంత కాలం పట్టణ అభివృద్ధి సహకరించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాము పార్టీ నిర్ణయం, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సూచనల మేరకు చైర్మన్ , వైస్ చైర్మన్ పదవులకు తాము రాజీనామా చేశామని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లే చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా ఎన్నికవుతారని తెలిపారు. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామన్నారు. ప్రజలకు వార్డు కౌన్సిలర్లుగా ఈ కొంత కాలం మరింత సేవలందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మహేశ్, పాకనాటి కృష్ణ, నాగన్నయాదవ్, భాషానాయక్, పార్టీ ప్రతినిధులు కురుమూర్తి యాదవ్, అశోక్, పరంజ్యోతి, సయ్యద్ జమీల్, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, శరవంద, రహీం, కృష్ణ, వినోద్ పాల్గొన్నారు.

రాజీనామా పత్రాలనుకమి షనర్‌పూ ర్ణచందర్‌కుఅం దజేస్తున్న చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

'ఉపాధి' పనుల పరిశీలన

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 19: మండల పరిధిలోని షేక్‌పల్లి, శాసనూలులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్డీవో నర్సింగ్‌రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూలీలు నిత్యం పనికొచ్చే విధంగా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్‌కు సూచించారు. అదే విధంగా కూలీల హాజరుశాతం, పనుల కొలతల గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో నాటిన మొక్కలతో పాటు రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీరుపోసి సంరక్షించాలని తెలిపారు. కొలతల ప్రకారం పనిచేస్తే కూలి అధికంగా వస్తుందని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అజహర్ మోహియుద్దీన్, ఏపీవో శివజ్యోతి, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు ఉన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 19: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేశ్ తెలిపారు. మంగళవారం ఎస్సైతోపాటు కేంద్ర బలగాలకు చెందిన 70మంది సిబ్బంది ఎర్రవల్లి మండలంలోని కొండేరులో మిలిటరీ కవాతు నిర్వహించారు. కవాతులో భాగంగా ప్రతి వీధివీధి తిరిగి పరిశీలించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని, గ్రామాల్లో మద్యం విక్రయించరాదని తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

అయిజ, మార్చి 19: ఎస్సీ, బీసీ వసతి గృహాల్లోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా బీసీ సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిణి ఆకాంక్షించారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ, బీసీ వసతి గృహాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా వసతి గృహాల్లోని విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పరీక్ష సమయం పూర్తికాగానే విద్యార్థులు మరుసటి రోజు పరీక్షకు సంసిద్ధులయ్యేలా వార్డెన్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాల్సిన బాధ్యత వార్డెన్లపై ఉందన్నారు. విద్యార్థులు బయటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్లు కృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

చెరువు నీటిని వదులుకుంటే ఎలా?

గట్టు, మార్చి 19 : గట్టు చెరువు నీటిని కొందరు రైతులు ఇష్టానుసారంగా వదులుకుంటున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులో కొంతమేరనే నీటి నిల్వ ఉందని, అయితే ఈ నీరు పలు వృత్తుల వారితోపాటు పశువులకు అవసరం అవుతాయన్నారు. అయితే దీన్ని గమనించని కొందరు రైతులు తమ పైర్లకు నీటిని వదులుకుంటున్నారన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి చెరువు నీరు బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మత్స్యకార సొసైటీ ఏకగ్రీవం

ఖిల్లాఘణపురం, మార్చి 19 : మండలంలోని మల్కియాన్‌పల్లి గ్రామ మత్స్యకార సంఘం సొసైటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రమేశ్‌బాబు తెలిపారు. ఈ నెల 16న మత్స్యకార సొసైటీ నోటిఫికేషన్ విడుదలలైందని, మంగళవారం ఎన్నికలు నిర్వహించి సొసైటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా కె.సాయిలు, ఉపాధ్యక్షులుగా చెన్నయ్య, కార్యదర్శిగా భిక్షపతి, డైరెక్టర్లుగా వెంకటేశ్, ఎదురు ఆంజనేయులు, బాలయ్య, నవీన్, కంప్యూటర్ శ్రీనివాస్, మద్దిలేటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వాహన తనిఖీల్లో రూ.90వేలు పట్టివేత

పెబ్బేరు, మార్చి 19 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెబ్బేరు పోలీసులు విస్తృతంగా చేపట్టిన తనిఖీల్లో మంగళవారం రూ. 90,300లు పట్టుబడ్డాయి. ఎస్సీ రక్షితా కృష్ణమూర్తి ఆదేశాల మేరకు కర్నూల్ బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి కర్నూల్ నుంచి వీపనగండ్లకు కారులో తీసుకెళ్తున్న నగదు పట్టుబడిందని ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు చూపెట్టనందున స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

నాగల్‌కడ్మూర్‌లో రూ.50 వేలు..

అమరచింత, మార్చి 19: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలంలోని నాగల్‌కడ్మూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద మంగళవారం వాహనాల తనిఖీలో భాగంగా ఒక వ్యక్తి వద్ద రూ.50 వేల నగదును పట్టుకున్నట్టుగా అమరచింత ఎస్సై సురేశ్ తెలిపారు. సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా నర్వ మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి తన బొలేరో వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండారూ.50వేల నగదు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ఉండవెల్లి, మార్చి 19: మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రభుత్వ పరీక్షల పర్యవేణ అధికారి శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పూర్తి స్థాయిలో అమలు చేసి ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్యశిబిరం, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ సలీమొద్దీన్ ఉన్నారు. మంగళవారం నిర్వహించిన హిందీ పరీక్షలో 419మంది విద్యార్థులకుగానూ 418మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌లు అమరేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, నిర్మలజ్యోతి పాల్గొన్నారు.

తాసీల్దార్ కార్యాలయ రికార్డుల పరిశీలన

మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సలీమొద్దీన్, డిప్యూటీ తాసీల్దార్ రమణ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం వద్దఅద నపుకలె క్టర్‌వెం కటేశ్వర్లు

బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు రెండు దరఖాస్తులు

నామినేషన్‌దా ఖలు చేస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్, మార్చి 19 : వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు రెండు దరఖాస్తులు అందాయని ఎన్నికల అధికారి ఉత్తరయ్య తెలిపారు. మంగళవారం బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు కిరణ్‌కుమార్, ప్రస్తుత అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్ తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ నెల 28న ఎన్నికలు జరుగుతాయని, అధ్యక్షుడితోపాటు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, ట్రెజరరీ, లైబ్రరీ, స్పోర్ట్స్, మహిళా ప్రతినిధులతోపాటు మరో ఐదుగురు సభ్యులను ఎన్నుకోనున్నట్లు చెప్పారు.

సాహితీవేత్తకు ప్రతిభా పురస్కారం ఇవ్వడంపై హర్షం

వనపర్తి టౌన్, మార్చి 19 : ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్త వైద్యం వెంకటేశ్వరాచార్యులుకు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారం ప్రకటించడంపై వనపర్తి సాహితీ కళావేధిక అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో 125కు పైగా గ్రంథాలను వెలువరించారని, సంస్థానాల ఖిల్లా అయిన పాలమూరు జిల్లాలోని వనపర్తి , గద్వాల, ఆత్మకూర్, గోపాల్‌పేట తదితర సంస్థానాల సాహిత్యంపై ఆయన విశేషమైన కృషి చేశారన్నారు. ఆరు దశాబ్దాల పాటు వెంకటేశ్వరాచార్యులు చేస్తున్న సాహితీ సేవకు ప్రతిభా పురస్కారం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఆచార్యులకు అవార్డు లభించడం పై సాహితివేత్తలు కందూరు నారాయణరెడ్డి, కొత్తకాపు నారాయణరెడ్డి, బైరోజు చంద్రశేఖర్, తూర్పుంటి నగేశ్‌కుమార్, డా.బి శ్యాసుందర్, బండారు శ్రీనివాస్, విజయ్, సుజాతమ్మ హర్షం వ్యక్తం చేశారు.

మల్లు స్వరాజ్యంఆ శయాలతోము ందుకెళ్లాలి

వనపర్తి టౌన్, మార్చి 19 : ప్రతి మహిళా మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్ కాలనీలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను చైతన్యవంతం చేసిన చరిత్ర మల్లు స్వరాజ్యందని అన్నారు. ఆమె స్ఫూర్తితోనే తాము కూడా పోరాటంలోకి అడుగుపెట్టామని ఆమె ఆశయాల కోసం మా ఊపిరి ఉన్న తంవరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఆమె కోరుకున్న సమాజ మార్పు కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు ఉమా, జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీలా, రేణుక, కవిత, శ్యామల, రక్షత, భాగ్య, కవిత ఉన్నారు.

ఆంగ్ల భాషా ఆవశ్యకతపై అవగాహన

వడ్డేపల్లి, మార్చి19: మండల కేంద్రమైన శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో మంగళవారం గద్వాల మహాలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆంగ్ల ఆచార్యులు కృష్ణమూర్తి, కళాశాల ఆంగ్లవిభాగం వారితో స్నాతకోత్సవ ఉపన్యాసం నిర్వహించారు. నేటి గ్లోబలైజేషన్ ప్రపంచంలో ఆంగ్లంలో నైపుణ్యం తప్పని సరిఅని, ప్రపంచాన్ని శాసిస్తుంది ఇంగ్లిష్ అని వక్తలు అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ నిఘంటువులో కొత్తపదాలను నేర్చుకోవాలని, రోజూ మూడుగంటలు ఇంగ్లిష్‌పై శ్రద్ధవహిస్తే నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివనారాయణ, అధ్యాపకులు ఏడుకొండలు, వెంకటేశ్, రాఘవేంద్ర, జీవ, జయరాజు, ప్రదీప్, ప్రసాద్, జలంధర్, లక్ష్మీనారాయణ, మహేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి

అయిజ, మార్చి 19: మున్సిపాలిటీలో ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సత్యబాబు పట్టణ ప్రజలకు సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఆస్తిపన్ను వసూలును వారు పర్యవేక్షించారు. బకాయిలు అధిక మొత్తంలో ఉన్న ఇండ్ల యజమానులకు అవగాహన కల్పించి పన్నులు వసూలు చేయాలని బిల్ కటెక్టర్లకు సూచించారు. ఈనెల చివరిలోగా ప్రజలు ఆస్తిపన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తెలిపారు. వందశాతం పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ ప్రశాంతం

వనపర్తి టౌన్, మార్చి 19 : జిల్లావ్యాప్తంగా రెండో రోజు మంగళవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. జిల్లావ్యాప్తంగా మొత్తం 6,907మంది విద్యార్థులకు గానూ 6,884మంది హాజరు కాగా 23మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీంతో 99.66శాతం హాజరు శాతం నమోదైంది. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేశ్, డీఈవో గోవిందరాజులు 10కేంద్రాలను పరి శీలించారు. హిందీ సబ్జెక్టు పరీక్ష కొనసాగగా పకడ్బందీగా పరీక్షను నిర్వహించారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మార్చి 19 : మండల కేంద్రంలో మంగళవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. మండల కేంద్రంలో మూడు కేంద్రాలను ఏర్పాట్లు చేయగా జెడ్పీహెచ్ఎస్‌లో 180మంది విద్యార్థులకు గానూ 179మంది విద్యార్థులు హాజరుకాగా, ప్రాథమిక పాఠశాలలో 131మంది విద్యార్థులకు గానూ 130 మంది హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో 156మంది విద్యార్థులకుగానూ ఒక్కరు పరీక్షలకు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఎస్సై సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

569మంది విద్యార్థులు హాజరు

గోపాల్‌పేట, మార్చి 19 : ఉమ్మడి మండలంలోని పదో తరగతి పరీక్షల నిర్వహణకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం 575మంది విద్యార్థులకు గానూ 569మంది హాజరయ్యారు. గోపాల్‌పేట మండల కేంద్రంలోని బాలుర పరీక్షా కేంద్రంలో 230 గానూ 227మంది, బాలికల పరీక్షా కేంద్రంలో 179కి గానూ 177మంది, రేవల్లి మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో 166మందికి గానూ 165మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు రమాకాంత్ తెలిపారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

అయిజ, మార్చి 19: పట్టణంతోపాటు ఉత్తనూర్‌లో టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. మంగళవారం ఆరు పరీక్షా కేంద్రాల్లో హిందీ పరీక్ష నిర్వహించారు. 986మంది విద్యార్థులకుగానూ 11 గైర్హాజరు కాగా, 975 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో నర్సింహులు తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరుకావాలన్నారు.

పౌష్టికాహారాన్నిస ద్వినియోగంచేసు కోవాలి

అమరచింత, మార్చి 19 : చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభు త్వం అంగన్‌వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సింధువిజయ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని నాలుగోవార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ కమల పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించగా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు కౌన్సిలర్ పౌష్టికాహారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయాతో పాటు చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణులు ఉన్నారు.

పోషకాహారంపై వ్యాసరచన పోటీలు

మల్దకల్, మార్చి 19 : పోషణ పక్షంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పోషకాహారం ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో కమలాదేవి హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయాలు స్థానికంగా దొరికే ఆహార పదార్థాలను రోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలిచిన ఆరుగురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ నాగరాణి, టీచర్లు లక్ష్మీరంగమ్మ, సురేఖ, మహేశ్వరమ్మ, పుష్పలత, నవీన, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మల్దకల్‌కేజీ బీవీలో విద్యార్థులకుబ హుమతులుఅం దజేస్తున్నసీ డీపీవో

ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీఅం దజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, మార్చి 19 : మండలంలోని వడ్డెవాట గ్రామానికి చెందిన సురేశ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్య సాయం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి రూ.లక్షా 80వేల ఎల్‌వోసీ మంజూరైంది. ఈ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో యుగేందర్‌గౌడ్, మునగారి కృష్ణ ఉన్నారు.

అలంపూరు ఏపీఎంగా ప్రవీణ

ఏపీఎంలనుస న్మానిస్తున్న సిబ్బంది

అలంపూర్, మార్చి 19: అలంపూర్ ఏపీఎంగా ప్రవీణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో అలంపూర్ ఏపీఎంగా విధులు నిర్వహించిన పారిజాత గద్వాలకు బదిలీ కాగా, ఆమె స్థానంలో గద్వాలలో విధులు నిర్వహించే ప్రవీణ అలంపూర్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు అలంపూర్ బదిలీ అయిన ఏపీఎం పారిజాత నుంచి ప్రవీణ బాధ్యతలు తీసుకున్నారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇద్దరిని సమాఖ్య సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు సునంద, విజయలక్ష్మి, వీవోఏలు, మహిళా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అ